# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 03 జులై, 2026 | పేజీలు :08


## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే




# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాలు (కేజీబీవీలు), ఆదర్శ పాఠశాలలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు విధానాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలోని వైన్స్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలని తెలిపారు. పెద్ద ,పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలను తరచూ తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో నిర్ధారించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన మార్పులు చేపట్టిన తర్వాత మాత్రమే తిరిగి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను



ఆదేశించారు.మే 29 తేదీన మంథని మార్కెట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13వ తేదీన గోదావరిఖనిలోని డిస్టినేషన్ రెస్టారెంట్‌లలో తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రత లోపాలను గుర్తించి రెస్టారెంట్లను మూసి వేయడం జరిగింది, ఆహార భద్రత అధికారుల తనిఖీ తరువాత రెస్టారెంట్లలో పరిశుభ్రమైన నాణ్యతమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టి తిరిగి జూన్ 4వ తేదీన శ్రీ సాయి రెస్టారెంట్, జూన్ 30వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రెస్టారెంట్లు తిరిగి ప్రారంభించడానికి అవసరమైన అనుమతులు జారీ చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిఆర్డిఓ కాళిందిని, డిఎంహెచ్వో డాక్టర్ పవిత్ర, ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు శాస్త్రవేత్తల
# కీలక సూచనలు



**ప్రజాపక్షం/పెగడపల్లి :** పెగడపల్లి మండలంలోని రాములపల్లి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎ. విజయ్ భాస్కర్ క్షేత్రస్థాయిలో పత్తి, వరి మరియు పసుపు సాగు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలలో అనుసరించాల్సిన కీలక సాగు యాజమాన్య పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. పత్తి పంట పొలాల్లో రసం పీల్చే పురుగుల ఉధృతిని గమనించిన శాస్త్రవేత్త, వాటి నివారణకు లీటరు నీటికి ఏసిఫేట్ 75 SP 1.5 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్ 36 SL 1.6 మి.లీ లేదా 5 మి.లీ వేపనూనె కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వరి నర్సరీ వరి నారుమడులలో తప్పనిసరిగా కాలిబాటలు నిర్వహించాలని, మొక్కల అంచు భాగాలను కత్తిరించడం ద్వారా మొక్కలు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా చీడపీడలను సమర్థవంతంగా అరికట్టవచ్చని వివరించారు. పసుపు సాగు పసుపు పంటను ఆశించే దుంప కుళ్ళు వ్యాధి నివారణకు రైతులు విత్తన శుద్ధి చేసుకోవడమే ఉత్తమ మార్గమని స్పష్టం చేశారు. ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి సరోజిని,గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొని శాస్త్రవేత్తల నుంచి విలువైన సూచనలు స్వీకరించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని మొగిలిపేట ఓబులాపూర్ తదితర గ్రామాలకు గంగనాల ప్రాజెక్టు నుండి రావాల్సిన నీరు రాకుండా ఎగువన సైడ్ వాల్ నిర్మిస్తే ఆయకట్టు రైతులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని మొగిలిపేట ఓబులాపూర్ గ్రామానికి చెందిన రైతులు అన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సదర్ మట్ బ్యారేజీ నుండి గంగనాలకు కాలువ ద్వారా రావాల్సిన నీటిని రాకుండా సైడ్ వాల్ నిర్మాణానికి అధికారులు సిద్ధమవడం సరైంది కాదని, నిర్మాణం చేపడితే ప్రాజెక్ట్ దిగువన ఉన్న మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట ఓబులాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని ఇబ్రహీంపట్నం మండలంలోని మూల రాంపూర్ గ్రామంలో జరిగిన సదర్ మట్ ప్రాజెక్టు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండు గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొని సదర్ మట్ ప్రాజెక్ట్ అధికారులు,ఇఇ ,డిఇ, ఎఇలకు సమస్యలను తెలిపి వినతి పత్రాన్ని అందించారు.

సమావేశంలో పాల్గొన్న వారిలో మొగిలిపేట సర్పంచ్ గోల్కొండ కళా రమేష్, ఓబులాపూర్ గ్రామ సర్పంచ్, తోట మాధురి రాజారెడ్డి, మొగిలిపేట గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జేల్లా ప్రసాద్,తదితరులు ఉన్నారు.



# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



# వీధికుక్కలు పీక్కుతింటున్నా పట్టించుకోరా?

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని పలుగ్రామాలలో పిచ్చికుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఏకంగా నాలుగైదు కుక్కలు బొంగుకింది తండాలో బానోతురవిలావణ్యకు చెందిన కుమారుడు ఇంటిముందు ఆడుతుండగా సాముహికంగా కుక్కలు దాడిచేశాయి.ముఖానికి కాలుకు,చేతులకు తీవ్రగాయాలు కావడంతో మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నట్లుగా సమాచారం.కుక్కల కన్నా మనుషల ప్రాణాలే ముఖ్యమని అత్యన్నత న్యాయస్థానం చెపుతున్నా పట్టించు



కున్న నాధుడు కరువయ్యారని అంటున్నారు.పిల్లలను బయటకు పంపిద్దామంటే జంకుతున్నారు.పలు వ్యాపార సముదాయాల యందు ఎక్కువగా ఉంటున్నాయని వాటిని బెదర కొడదామన్నా కుక్కలు ఎదురు దాడికి దిగుతున్నాయని భాధితులు వాపోతున్నారు.పలు గ్రామాలలో సైతం కుక్కలు పదుల సంఖ్యలో తిరుగుతున్నాయి.పాలకవర్గాలు పట్టించుకుని కుక్కల బెడద నుండి ఉపశమనం కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.రాత్రుళ్ళు అయితే మాత్రం బయటకు వెళ్ళాలంటే ఒంటరిగా తిరగాలంటే బెంబేలత్తే పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, అలాగే 60 సంవత్సరాలు పూర్తి చేసిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.2016లో కార్మికుల సమ్మె అనంతరం మున్సిపల్ అధికారులు క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులు అమలు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే కార్మికులందరికీ సబ్బులు, నూనెలు, చెప్పులు, యూనిఫాంలు తదితర సంక్షేమ సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యలను పరిశీలించి, తమ పరిధిలో ఉన్న అన్ని అంశాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్,జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్,మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు లంక శ్రీకాంత్,ఉల్లెందుల శ్రీను, అంతడుపుల అనిల్, లంక సంజీవ్, వాల్గోట్ నరేష్,డి. అశోక్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్,మైలారపు రాంబాబు నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని కుస్తాపూర్ గ్రామ సర్పంచ్ జెల్లా రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు.

## ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో ఆహార నమూనాల సేకరణ

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ జిల్లాలో ఆహార భద్రత శాఖ వివిధ ఆహార వ్యాపార సంస్థలు విద్యా సంస్థల నుంచి ఆహార నమూనాలను సేకరించింది. సేకరించిన నమూనాల్లో 13 నమూనాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవని ప్రయోగశాల నివేదికల్లో తేలింది. ఈ కేసులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి న్యాయస్థానంలో దాఖలు చేయడం జరిగింది. మొత్తం 13 సబ్ స్టాండర్డ్ కేసుల్లో 11 కేసులు పరిష్కరించబడి, సంబంధిత ఆహార వ్యాపార సంస్థలపై మొత్తం రూ.4లక్షల 50 వేలు జరిమానా విధించబడింది. అదనంగా అపరిశుభ్రమైన పరిస్థితుల్లో తమ సంస్థలను నిర్వహించిన రెండు బేకరీలపై కూడా చర్యలు తీసుకొని వాటికి కలిపి రూ.75 వేలు జరిమానా విధించడం జరిగింది. ప్రజారోగ్యానికి హానికరమైన ఎటువంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడకుండా ఉండాలని ఆహార వ్యాపారులకు ఆహార భద్రత శాఖ నిరంతరం అవగాహన కల్పిస్తోంది. ప్రజారోగ్య నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆహార వ్యాపార సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతాయి. ఇటీవల కొంతమంది నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్లుగా పరిచయం చేసుకుంటూ ఆహార వ్యాపార సంస్థల యజమానులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. కావున ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఇటువంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎవరైనా డబ్బులు కోరుతూ ఫోన్ చేసినట్లయితే వెంటనే కరీంనగర్ జిల్లా ఆహార భద్రత కార్యాలయానికి సమాచారం అందించగలరు.

## వికసిత్ భారత్ బిల్డతాన్ 2025లో ప్రతిభ చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వికసిత్ భారత్ బిల్డతాన్ 2025 లో పాల్గొన్న కండ్లపల్లి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థులు ఎండి.యాసర్ అబాసి, సిహెచ్.మహత్, కె.విగ్నేష్, గైడ్ టీచర్ సి.శివ కృష్ణ



పిజిటి మార్గదర్శకత్వంలో రూపొందించిన సేఫ్ హోమ్ ఎగ్జిట్ గ్యాస్ టర్న్ ఆఫ్ డివైస్ న్యాయ నిర్ణయాలకు ఆకట్టుకుని ఎంపిక కావడం జరిగింది. ఈ పరికరం ద్వారా ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు గ్యాస్ సిలిండర్ ని ఆఫ్ చేయడం మరిచిపోయినప్పటికీ, సిలిండర్ ఆఫ్ చేయమని సిగ్నల్స్ రావడం జరుగుతుంది. సిలిండర్ ఆఫ్ చేస్తేనే ఇంటి యొక్క డోర్స్ క్లోజ్ అవుతాయి. ఆ విధంగా ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా గ్యాస్ సిలిండర్ యొక్క రెగ్యులేటర్ ని ఆఫ్ చేయడం జర్గుగుతుంది. దీనివల్ల ప్రమాదాలు నివారించవచ్చు. వికసిత్ భారత్ బిల్డతాన్ 2025 కు ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ ను ప్రిన్సిపల్ డి.సరితా దేవి, వైస్ ప్రిన్సిపల్ కే.నాగేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాలకు సకాలంలో చికిత్స అవసరం

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే బ్రేక్యల్ ప్లెక్సస్ (చేతినరాల) గాయలకు సకాలంలో చికిత్స అందిస్తే బాధితులు తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని యశోద ఆసుపత్రి హైటెక్ సిటి బ్రాంచ్ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి.ప్రకాశ్ తెలిపారు. గురువారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడ నుంచి చేతికి కదలికలు, స్పర్శను అందించే నరాలు దెబ్బతినడాన్ని బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీగా పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో యువత ఎక్కువగా ఈ సమస్యకు గురవుతున్నారని చెప్పారు. చేతిలో కదలికలు లేకపోవడం, స్పర్శ కోల్పోవడం, భుజం, మోచేయి పనిచేయకపోవడం లేదా చేయి పూర్తిగా నిర్వీర్యమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అయితే చాలామంది సరైన నిపుణుల సంప్రదించకుండా ఆలస్యం చేయడం, కేవలం ఫిజియోథెరఫితోనే కాలం గడపడం వల్ల చికిత్స ఫలితాలు తగ్గిపోతాయని హెచ్చరించారు. దెబ్బతిన్న నరాలను కలపడం,




నర్వ్‌ట్రాన్స్‌ఫర్, మసిల్ ట్రాన్స్‌ఫర్, టెండన్ ట్రాన్స్‌ఫర్ వంటి ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా చేతి పనితీరును గణనీయంగా పునరుద్ధరించవచ్చని తెలిపారు. గాయం తీవ్రతను బట్టి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చేతికి కదలికలు, స్పర్శ తిరిగి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాల లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్‌ను సంప్రదించి తగిన వైద్యం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన ఆలయల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గోదావరి నది తీరాన అతి పురాతన ఆలయంగా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు గురువారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన అధికారులకు గ్రామ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలకగా,మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయాన్ని పరిశీలించి 13వ శతాబ్దం కాకతీయుల కాలం నాటి నిర్మించిన ఆలయ విశిష్టతను అర్చకులను,గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.13వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన శ్రీ రామలింగేశ్వర ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని,ఈ ఆలయ విశిష్టత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. వీరి వెంట డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్ నాయక్,ఓఎస్డి రాజు , ఏడి సాగర్,సర్పంచులు తోపారపు వసంత, ధరంసోత్ సురేందర్, ఆలయ చైర్మన్ శంకర్, మాజీ సర్పంచ్ జమాల్, నాయకులు నరేష్ రెడ్డి,శాఖపూరపు కిరణ్, వెంకట్ రెడ్డి,పందిరి నాగరాజు, లక్ష్మీ నరసయ్య, రాందాస్, బాలరాజు, సంతోష్, బలరాం నాయక్, మహిళలు, ఉన్నారు.

## రోడ్డు, డ్రైన్ పరిశీలించిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** పట్టణ పరిధిలోని వీణవంక రోడ్డు ప్రధాన డ్రైన్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృశ్ట్యా వరదనీటి ప్రవాహం ఎక్కువ రావడంతో పక్కన ఉన్నటువంటి 24వ వార్డుకు వరద నీరు వెళ్లడం జరిగిందని అన్నారు. వరద నీరు పక్క వార్డుకు వెళ్లకుండా నేరుగా నాయిని చెరువు మత్తడిని వరకు వెళ్లేందుకు గాను వీణవంక రోడ్డు కొత్త డ్రైన్ నిర్మాణం కోసం అవసరమైన నిధుల కోసం త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గుట్టల మల్లిఖార్జున్ స్వామి, టిపిఎస్ రాజ్ కుమార్, ఏఈ వికాస్, ఆర్ అండ్ బి ఏఈ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఎంపిటిసి నేడు కాంగ్రెస్ మండలద్యక్షులు...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అద్యక్షులుగా సుడిదరాజెందర్ నియమితులయ్యారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. మండల అద్యక్షులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారిక ఉత్తర్వులు జారి చేసింది.దళిత సామాజిక వర్గానికి చెందిన రాజెందర్‌ను మండల పార్టీ హర్షించారు. జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్, రాజన్న సిరిసిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగగిరిధర్‌రెడ్డి, ముష్కం దత్తాద్రి గౌడ్, కిసాన్‌సెల్ జిల్లా మాజి అద్యక్షులు మర్రిశ్రీనివాస్ రెడ్డి. భాస్కర్, తిరుపతి సుడిద రాజెందర్‌ను అభినందించారు.

## సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా సూర దేవరాజు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా సూర దేవరాజును నియమిస్తూ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సూర దేవరాజు తెలిపారు. సూర దేవరాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియమకాని సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు, దుద్దిల్ల శ్రీధర్బాబు కు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# కష్టకాలంలో అండగా నిలిచిన వ్యాల్ల హరీష్ రెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం నియోజక వర్గం గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ బాలాజీ నగర్‌కు చెందిన రెడ్డిమల్ల సాత్విక్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గం వ్యాల్ల హరీష్ రెడ్డి పరామర్శించారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి రెడ్డిమల్ల ఈశ్వర్, అనంతరం ఐదు నెలల వ్యవధిలోనే తమ్ముడు రీత్విక్ కూడా మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని, తక్షణ సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, కష్టకాలంలో ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ వర్క్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి అనుహ్య స్పందన లభించింది.గ్రామ ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఈ కంటి వైద్య శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ మహత్కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు .ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలి వచ్చిన 72 మంది బాధితులకు రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతూ, శస్త్రచికిత్స అవసరమున్న 38 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు.ఎంపికైన రోగులను లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. వీరికి అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్ళజోళ్ళు మరియు భోజన, రవాణా వసతులను లయన్స్ క్లబ్ వారు పూర్తి ఉచితంగా సమకూరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ల సురేష్, లీడ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ తాడూరి శ్రీనివాస ఆచార్య, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు సింగారపు దొంగయ్య, కంది స్వామి, రేవెల్లి సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్, మల్టీపర్పస్ వర్కర్ కంది గంగాధర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీ ప్రైమరీ తరగతులను మండల విద్యాధికారి బండారి మధు, తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్, ఎంపీడీఓ సీహెచ్. గణేష్ సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్, ఉపసర్పంచ్ సతీష్ యాదవ్, ఏఐపీసీ చైర్మన్ బోడ భాగ్య, ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మౌనిక, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బురదమయంగా మారిన సీసీ రోడ్డు..గ్రామస్థుల తీవ్ర ఇబ్బందులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని పాత సీసీ రోడ్డు బురదమయంగా మారి గ్రామస్థుల రాకపోకలకు నరకంగా మారింది.గ్రామంలో సుమారు 20 సంవత్సరాల క్రితం వేసిన ఈ సీసీ రోడ్డు ప్రస్తుతం పూర్తిగా పగుళ్ళు ఇచ్చి, భారీ గుంతలుగా తయారైంది.ఇటీవల కురిసిన వర్షాలకు ఈ గుంతల్లో వర్షపు నీరు నిలిచింది.

**కంకర చిప్స్ వేయాల్సింది పోయి.. మట్టి పోస్తారా?**

**ప్రజల ఆగ్రహం :** గతంలో రోడ్డు చెడిపోయి నీరు నిలిచినా ఎలాగోలా జాగ్రత్తగా నడుచుకుంటూ వెళ్లేవాళ్లం. రోడ్డు తాత్కాలిక మరమ్మతులకు కంకర చిప్స్ పోసి రోలర్ వేయించాల్సింది పోయి,ఇలా నీటిపై పొలంలోని బురదమట్టి పోయడం ఏంటి? అని పలువురు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రోడ్డంతా బురదగా మారి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి వచ్చిందని మండిపడుతున్నారు.

**– పరిష్కారం పోయి.. సమస్య పెరిగింది :** రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించేందుకు గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ ఒక వింత చర్యకు శ్రీకారం చుట్టారు.గ్రామ శివారులోని గుర్రాల వాగు సమీపంలో ఉన్న పంట పొలాల నుండి ఇసుక మేటలు,మట్టిని తెప్పించి.. రోడ్డుపై నిలిచిన నీటిపై పోయించారు.దీంతో ఆ మట్టి కాస్తా నీటిలో నాని రోడ్డంతా భారీగా బురదమయంగా మారింది. ప్రస్తుతానికి ఆ రోడ్డుపై కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా పోవడంతో గ్రామ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రస్తుతం చెడిపోయిన సిసి రోడ్డుపై నూతనంగా కొత్తగా సిసి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సింగరేణి అధికారులకు పిఆర్‌పి ఇవ్వడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం దారుణం



ప్రజాపక్షం/రామగిరి: సింగరేణి కంపెనీ ఆర్జీ 3 ప్రాంతంలో నాలుగో రోజు కొనసాగుతున్న సీఎంఓ అధికారుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి వెలుగులు పంచే బొగ్గును ఉత్పత్తి చేసే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు, ఇప్పుడు వారి న్యాయమైన హక్కుల విషయంలో మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు.సింగరేణి లాభాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వాలు వాటాలు తీసుకోవడంలో ముందుంటాయని, కానీ అదే సంస్థ అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్పీ చెల్లించే విషయంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమైన వైఖరని మండిపడ్డారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్ల వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, అధికారులను నిరసనలకు దిగే పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వాల వైఫల్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపిటిసిల పోరం జిల్లా అధ్యక్షుడు మాజీ మెలుమూరి శ్రీనివాస్ ,దంతుల సురేష్ ,ఎండి జానీ, పరం కుష శ్రీనివాస్ చారి, ఆర్జీ త్రీ సీఎం ల అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి ఐలయ్య ,సివిల్ డివిజయం రాజేందర్ ,కుమార్,శ్రీహర్ష ప్రీతి అధిక సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు.

## 'సర్'పై బిఆర్ఎస్ పార్టీ అవగాహన సదస్సు



ప్రజాపక్షం/బీర్పూర్ : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి వర్యులు టి జీవన్ రెడ్డి జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ , యువజన నాయకులు తాటిపర్తి సి కె రెడ్డి నాయకులు కార్యకర్తలు బూత్ ఏజెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నాయకులు ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన బీర్పూర్ కు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు అట్టి సమయంలో మండలానికి ఒక్క కళాశాల మాత్రమే ఉండేది కానీ మనం ఉమ్మడి సారంగాపూర్ కు రెండు కళాశాలలో మంజూరు చేశారు కలమడుగు కమ్మనూరు వంతెన ఎవరు ఊహించని ఈ వంతెన వల్ల జగిత్యాలకు ఉత్తర ద్వారం తెరిచినట్లుగా ఉంది నాకు మొదటినుండిఈ ప్రాంతం అంటే ప్రత్యేకమైన అభిమానం గతంలో రోల వాగు తెగిపోవడం వల్ల మత్స్యకారులు నష్టపోయారు రైతుల భూములపైన ఇసుక మేటలు వాడడం వల్ల వాటిని తీయడం కొరకు రైతులకు భూమి కొనుక్కున్నంత ఖర్చు అవుతుంది రైతుల పక్షాన నేను బీర్పూర్ మండల కేంద్రంలో ఉద్యమం చేపట్టి నీళ్లు విడుదల చేసేలాగా చేశాను రైతును ఆదుకొని ప్రజాప్రతినిధులు ఎందుకు గంగపుత్రులు గత ఆరు సంవత్సరాల నుండి ఉపాధి కోల్పోతున్నారు గేట్లు పెడతానంటే ఆపిన వారు ఎవరు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు లేవు కానీ ఇప్పుడు కరెంటు పోతుంది సంతోషమే కానీ కొత్త బస్సులు ఎక్కడైనా పెంచారా ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసీ కోల్ముల రమణ ముక్కు శంకర్ ,మాజీ ఎంపీపీ మసర్తి రమేష్ ,గుడిసె జీతెందర్, నాయకులు శేర్పురి సుభాష్ ఆడపు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా సేవలందిస్తూనే, వ్యవసాయ కూలిగా శ్రమిస్తున్న నిరాడంబర ప్రజాప్రతినిధి



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామ సర్పంచ్ పెగడ తిరుమలకుమార్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామాభివృద్ధి బాధ్యతలు చూస్తూనే,వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ఆమె తన పొలంలో స్వయంగా విత్తనాలు వేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రజాప్రతినిధి హోదా ఉన్నప్పటికీ అహంభావం లేకుండా,ఖాళీ సమయాల్లో ఇతర కూలి పనులకు వెళ్లడానికి కూడా ఆమె వెనుకాడటం లేదు.ఏ పనీ చిన్నది కాదు.,శ్రమించడమే గొప్పఅని నిరూపిస్తున్న సర్పంచ్ నిరాడంబరతను, శ్రమజీవనాన్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : నిరుద్యోగ మైనారిటీ యువతీ, యువకులకు అగ్రశ్రేణి కంపెనీలలో శిక్షణతో కూడిన ఇంటర్న్‌షిప్ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు 6 లేదా 9 నెలల పాటు ఇంటర్న్‌షిప్ ఉంటుందని, ఇందులో భాగంగా ఒకేసారి ఇచ్చే గ్రాంట్, నెలకు రూ. 9,000చొప్పున ఆర్థిక సహాయం,అందజేయబడుతుందని,అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి, విద్యార్హతలు 10వ తరగతి, 12వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలని,కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.00 లక్షల లోపు ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను https://pminternship.mca.gov.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధర్మపురిలో దొంగతనం

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలోని ఓ ఇంటిలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది.బాధితుల కథనం మేరకు పట్టణానికి చెందిన రాపర్తి నారాయణ ఉపాధి నిమిత్తం గల్ఫ్ లో వుంటున్నాడు. ఆయన భార్య లత ముగ్గురు కుమార్తెలు రోజూలాగే క్రింద పోర్షన్ కు తాళంవేసి ఇంట్లోని పై అంతస్తులో నిద్రించారు.ఉదయం లేచిన వారికి ఇంటి తాళం పగులగొట్టి వుండటంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తెరిచివుంది.బీరువాలో వుంచిన రెండు తులాల బంగారం గొలుసు,10 తులాల వెండి,రూ.10 వేల నగదు దుండగులు ఎత్తికెళ్లినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యజమానురాలు లత ఫిర్యాదు మేరకు ఎస్సై మహేష్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పట్టణంలోని రాపర్తి నారాయణ ఇంట్లో బుధవారం అర్ధరాత్రి జరిగిన చోరీ ఘటనా నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.ఇటీవల ధర్మపురి పట్టణంలో జరిగిన పలు చోరీ ఘటనలోని నిందితులే ఈ ఘటనలో పాలుపంచుకున్నారని విశ్వసనీయ సమాచారం.

## అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మంజూరైన సీసీ రోడ్డు, ప్రభుత్వ పాఠశాల టాయిలెట్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను ఎంపీడీఓ సీహెచ్. గణేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.పనుల్లో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండారి మధు, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్, ఉపసర్పంచ్ ముక్కెర సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం /రాయికల్ :** ఆషాఢ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణకేంద్రంలో గురువారం శ్రీ పెద్దపోచమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత అయిన పెద్దపోచమ్మ తల్లి ఆలయానికి సంఘం సభ్యులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కోటి దేవతలకు ముందుగా పోచమ్మ అనే స్థానిక ఆచారాన్ని అనుసరిస్తూ గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బెల్లం నైవేద్యం తో కూడిన బోనాలను తలపై మోసుకుంటు ,గొర్రెపోట్లతో, కల్లు,సాకలతో ఆలయానికి చేరుకున్నారు.పసుపు, కుంకుమ,చీరెలు, సారెలు, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు, పంటలు, పశు సంపదకు ఎలాంటి ఆపదలు రాకుండా పెద్ద పోచమ్మ తల్లి కాపాడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరినీ సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లి వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొత్త పెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్త పెల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపెట రాజేష్, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం, కొత్త పెల్లి చిన్న గంగారాం,గంగాధరి గంగాధర్, సంఘ సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ

**ప్రజాపక్షం / జమ్మికుంట :** హుజురాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ద్వారా జమ్మికుంట పట్టణంలోని మారుతినగర్‌లో గల సాయి ఆశ్రయంలో ఉన్న 35 మంది దివ్యాంగ విద్యార్థులకు 35 బెడ్‌షీట్స్, టవల్స్‌తోపాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు బెడ్‌షీట్స్, టవల్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగ పిల్లలు భగవంతునితో సమానమని మునుముందు ఈ ఆశ్రమానికి ఇంకా అనేర రకాలుగా సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జగదీశ్వర్ మిత్రులు రిటైర్డ్ టీచర్ ఇనుగాల ప్రసాద్ మాట్లాడుతూ గంగిశెట్టి మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా నా మిత్రుడు ఎంతోమందికి చేయూత ఇస్తున్నారని దివ్యాంగులకు ఇలాంటి వితరణ కార్యక్రమం చేసినందుకు ఆనందంగా ఉందని నావంతు సహకారం కూడా దివ్యాంగ పిల్లలకు తప్పనిసరిగా అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీసూత్రపు బుచ్చిరాములు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## వరుస ప్రమాదాలతో ఎస్ఆర్‌పి 3 గని కార్మికుల ప్రాణాలకు ముప్పు

### సంస్థ ఉత్పత్తే లక్ష్యంగా అధికారుల ఒత్తిళ్లు రక్షణ సూత్రాలు గాలికి వదిలేశారని కార్మికుల ఆగ్రహం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ ఉత్పత్తే లక్ష్యంగా కార్మికులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ, సంబంధం లేని విధులను చేయిస్తున్న అనుభవం లేని అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే వరుస గని ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఎస్ఆర్‌పి 3 గనిలో గురువారం మొదటి బదిలీలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో కోల్ కట్టర్లుగా విధులు నిర్వహించే మహేందర్, రవి, సంపత్ ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు అధికారులకు సమాచారం అందించి, క్షతగాత్రులను హుటాహుటిన రామకృష్ణాపూర్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన మహేందర్ ఆరోగ్యం ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అధికారులు బలవంతంగా సంబంధం లేని సపోర్ట్ మెన్ విధులకు పంపడం వల్లే తాము ప్రమాద బారిన పడ్డామని క్షతగాత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్య సాధన కోసం అధికారులు నియమాలను, రక్షణ సూత్రాలను పాటించకుండా కార్మికులను ఒత్తిడికి గురి చేస్తూ, వారి ప్రాణాలతో చెలగాటం ఆడడం సమంజసం కాదని మండిపడ్డారు. గత నెల జూన్ 5వ తేదీన ఆర్కే న్యూటెక్ గనిలో హాలర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బి వంశీకృష్ణ, ఎస్ఆర్పి 3 గనిలో 7వ తేదీన ట్రామారు గా విధులు నిర్వర్తించే దండు శ్రీకాంత్ తో పాటు మరో కార్మికుడు గాయాలపాలైన విషయాన్ని గుర్తు చేశారు. అధికారుల నిర్లక్ష్యం, ఉత్పత్తి కోసం కార్మికులపై ఒత్తిడి పెంచడం, రక్షణ సూత్రాలను గాలికి వదిలేయడంతో జరుగుతున్న వరుస ప్రమాదాల వల్ల దినదిన గండంగా ప్రాణ భయంతో విధులకు హాజరు కావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జరుగుతున్న గని ప్రమాదాలను ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకొని, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో రక్షణ సూత్రాలను కఠినంగా అమలుపరుస్తూ, ప్రమాద రహిత గనులుగా కొనసాగించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఊరంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యాలను సమర్పించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ వెంగళాయిపేట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలో ఎల్లప్పుడూ ఐక్యత, శాంతి, శ్రేయస్సు విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, వార్డు సభ్యులు ఐతరవేణి గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, మహేష్, కిషన్, కాంగ్రెస్ నాయకులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, పుసాల తిరుపతి, తరిగొండ రాజు, మల్యాల ఎల్లయ్య, పిట్టల రాము, మల్లేశం,గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## గ్రంథాలయాల బలోపేతమే ధ్యేయం: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్



**ప్రజాపక్షం /పెగడపల్లి :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నూతనంగా నియామకం అయిన తొలిసారిగా మండలానికి విచ్చేసిన సంగనభట్ల దినేష్ కు పెగడపల్లిలో ఘన స్వాగతం పలికారు.మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కడారి తిరుపతి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, సత్కరించారు.అనంతరం స్థానిక పెగడపల్లి గ్రంథాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పలు సమస్యలను, వసతులను ఆయన సిబ్బందిని, పాఠకులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. కాగా, స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్ చైర్మన్‌ను శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సర్పంచులు బండారి మణెమ్మ శ్రీనివాస్,మ్యాక శ్రీవాణి సుధాకర్,మొకినపల్లి గోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్, కిషన్, మహేష్, ఉప సర్పంచ్ కుంచె రాజేందర్,నాయకులు పూసాల తిరుపతి,ఆకుల విష్ణు,తడగొండ రాజు, కొమురెల్లి, ఎల్లయ్య లతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై దాడి చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** విద్యా సంస్తలపై దాడిచేస్తే క్రిమినల్ కేసులు తప్పవని, విద్యా సంస్థల బంద్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిసనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోగల అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో చట్టాన్ని కొన్ని విద్యార్థి సంఘాలు తమ చేతుల్లోకి తీసుకొని స్కూల్స్, కాలేజీల్లో ప్రవేశించి అలజడి సృష్టించడం జరుగుతుందని, ఏవో కొన్ని వసతులు లేవని, పుస్తకాలు అమ్ముతున్నారనే కారణాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, విద్యా సంస్థలను ఇబ్బందులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హెచ్చరించారు. సమస్యలపై అధికారులకు నిబంధన ప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం స్కూల్స్, కాలేజీలు ఎవరు కూడా బంద్ చేయించరాదు.

## బోర్వెల్‌కు మరమ్మతు పనులు



**ప్రజాపక్షం/కాసిపేట :** మంచిర్యాల జిల్లా కోనూరు గ్రామపంచాయతీ పరిధిలోని తంగళ్ళపల్లి రెండో వార్డులో దుంపటి పోచన్న ఇంటి వద్ద గత ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోర్వెల్‌కు గురువారం కోనూరు సర్పంచ్ పేరం మల్లేష్ మరమ్మతు పనులు చేయించారు. ప్రజల నీటి ఇబ్బందులను తొలగించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ నూతన భవనం మంజూరుకు వినతి



**ప్రజాపక్షం/జైనూర్ :** మూడు మండలాలకు ఐసిడిఎస్ నూతన కార్యాలయ భవనం మంజూరు చేయాలని ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావ్ వినతిపత్రం అందజేశారు. జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాలకు సంబంధించిన ఐసీడీఎస్ కార్యాలయాలు ప్రస్తుతం సొంత భవనాలు లేక ప్రైవేట్ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, సిబ్బంది పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

### టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జీ ఉదారి చంద్రమోహన్ గౌడ్



**ప్రజాపక్షం/కాసిపేట :** తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమకారుల భూ పోరాటంలో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా భావిస్తున్నామని జిల్లా ఇంచార్జీ ఉదారి చంద్రమోహన్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిర్వహిస్తున్న ఉద్యమాలను అణచివేయడం సరైన విధానం కాదని, పోలీసులు ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కోరారు. మార్గమధ్యలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఉద్యమకారులకు అడ్డంకులు సృష్టించడం మానుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరకోప్పుల మహేష్ గౌడ్, రాచకొండ సురేష్, వేముల సాయి కుమార్ గౌడ్, సోదరి సురేష్, సంధ్యారాణి బీరవెల్లి, పోలసాని హారిక రావు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు గురించి కళా ప్రదర్శన

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్‌లో ఓటుహక్కు నమోదు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళా ప్రదర్శన చేపట్టారు. గ్రామ అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, నీటి వినియోగం, చెట్ల సంరక్షణ, డ్రగ్స్, గంజాయిపై, ప్రజాపాలనలో పథకాల వినియోగంపై పాటల ద్వారా కళా ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేగుంట అరుణ శేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్, కారోబార్, కళాకారులు పరశురాం, మహిపాల్, రాజేందర్, ప్రవీణ్, సురేష్, రమేష్, అశోక్, ప్రకాష్, రాజ్ కుమార్, రమ్య తదితరులు ఉన్నారు.

## పరామర్శ



ప్రజాపక్షం/భీమ్‌గల్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం మండలంలోని పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రహత్‌నగర్‌కు చెందిన దొంతుల నర్సయ్య సోదరుడు ఇటీవల మృతి చెందటంతో నర్సయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అలాగే ముచ్కూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఒజ్జం భూమేష్ నానమ్మ మృతి చెందటంతో భూమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం జాగిర్యాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సంగం రాజేశ్వర్ కాలు విరిగి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటుండటంతో ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ముజ్జు కుటుంబంలో ఆయన అన్న కూతురు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు దొన్కంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, నాయకులు కార్యకర్తలున్నారు.

## మహేశ్ కుమార్ గౌడ్.. దమ్ముంటే ఆర్మూర్ నుండి పోటీచేయ్

ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ సవాల్

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : మహేశ్ కుమార్ గౌడ్‌కు దమ్ముంటే ఎమ్మెల్సీకి రాజీనామా చేసి ఆర్మూర్ నుంచి పోటీ చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పిసిసి చీఫ్ ఎమ్మెల్సీకి, తాను ఆర్మూర్ నియోజకవర్గానికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్దామని, ఎవరు గెలుస్తారో చూద్దామన్నారు. మూడు నెలల్లో 30 వేల మెజార్టీతో ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచిన నన్ను ముప్పై సంవత్సరాలలో ఒక్కసారి కూడా ప్రత్యక్ష ఎన్నికలలో గెలవని మహేశ్ కుమార్ గౌడ్ నందిపేట్ సభలో అవహేళనగా మాట్లాడడం తగునా అని అన్నారు. మహేశ్ కుమార్ గౌడ్‌కు పిసిసి అధ్యక్షులుగా, ఎమ్మెల్సీగా ఎవరి లాబింగ్ చేస్తే వచ్చిందో ప్రజలకు అంతా తెలుసన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రికి 200 పైచిలుకు లేఖలు రాసానని పలుమార్లు అసెంబ్లీ సందర్భంగా కలవడం జరిగిందని అన్నారు. కానీజిల్లా వ్యక్తిగా మహేశ్ కుమార్ గౌడ్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూడిక తీయుటకు నిధులు తెచ్చారా, తెలంగాణ యువతకు చదువులు అందిస్తున్న తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మి నారాయణ, నిజామాబాద్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్, రైతు మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్మూర్ బీజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదకాలువలో నీళ్లు నింపండి


మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



ప్రజాపక్షం/భీమ్‌గల్ : నియోజకవర్గ పరిధిలోని వరదకాలువ మరమ్మతు పనులు పూర్తి అయినందున ఏమైనా చిన్న చిన్న సమస్యలుంటే వాటిని వెంటనే పరిష్కరించి వరదకాలువను రివర్స్ పంపింగ్ ద్వారా నింపి ఆయకట్టు గ్రామాల రైతాంగానికి సకాలంలో సాగునీరందించాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఈఈ లాల్‌సింగ్‌తో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల దెబ్బ తిన్న వరదకాలువ మరమ్మతు పనులు పూర్తయినందున సబ్‌కాంట్రాక్టర్ల మధ్య నెలకొన్న చిన్నపాటి వివాదంతో పనులు నమ్మదించినట్లు ఇరిగేషన్ ఈఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై స్పందించిన వేముల తక్షణమే ఇరువర్గాల కాంట్రాక్టర్లతో మాట్లాడి ఒకటి రెండు రోజుల్లో వివాదాన్ని పూర్తిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పనులకు ఎలాంటి ఆటంకం కలగకూడదని, అవసరమైతే తాను కూడా స్వయంగా ప్రధాన కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. రాబోయే వారం, పది రోజుల్లో రివర్స్ పంపింగ్ విధానంతో వరద కాలువకు నీటిని తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వరద కాలువపై ఏర్పాటు చేసిన తూముల ద్వారా నియోజకవర్గంలోని కాలువ పరిధి గ్రామాల చెరువులు నింపడానికి ఆయా గ్రామాల రైతాంగానికి సాగునీరందించడానికి ఈ వరద కాలువే ఏకైక ఆధారమని గుర్తు చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తక్షణమే నివేదికలు పంపాలని, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఈఈని కోరారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 15.2 టీఎంసీల నీటి నిల్వ ఉందని, అలాగే ఎగువన ఉన్న బాబ్లీ ప్రాజెక్టు నుంచి 14 గేట్లు ఎత్తి 5.2 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఈఈ లాల్‌సింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎస్సారెస్పీ నుంచి గానీ లేదా కింది నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా గానీ వరదకాలువను పూర్తిగా నింపి, ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి సాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఓటర్ల జాబితాలో ఒకటికి మించి ఓట్లు ఉండటం చట్టరీత్యా నేరం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్ : ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 లోని నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉండటం, తప్పుడు సమాచారం ఇవ్వటం శిక్షార్హమైన నేరాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారంఏ వ్యక్తి కూడా ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో తన పేరును నమోదు చేసుకోవడానికి చట్టపరంగా అర్హుడు కాదని స్పష్టం చేశారు. సెక్షన్ 18 ప్రకారం ఏ వ్యక్తి కూడా ఏ ఒక్క నియోజకవర్గంలోనైనా ఒకసారి కంటే ఎక్కువ ఓటరుగా నమోదు చేసుకోకూడదని సూచించారు. సెక్షన్ 31 ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, సవరణ, పేర్ల నమోదు లేదా తొలగింపుల సమయంలో ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, లిఖితపూర్వక డిక్లరేషన్‌ను సమర్పిస్తే అది తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందన్నారు. అటువంటి వారికి ఒక సంవత్సరం వరకు జైలుశిక్ష, లేదా జరిమానా, లేదా ఈ రెండు విధించబడుతాయని తెలిపారు. ఓటర్లందరూ ఈ చట్టపరమైన నిబంధనలను విధిగా పాటించాలని, ఎవరికైనా ఒకటి కంటే ఎక్కువ ఓట్లు లేదా వేర్వేరు ప్రాంతాలలో ఓట్లు ఉన్నట్లయితే వెంటనే ఫారం 7 ద్వారా అదనపు ఓట్లను తొలగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నిజామాబాద్ - బెంగళూరు ప్రయాణికుల కొత్త బోర్డింగ్ పాయింట్లు

ఆర్ఎం ఎస్.వి.జి. కృష్ణమూర్తి



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ప్రయాణికుల సౌకర్యార్థం టిజిఎస్ ఆర్‌టిసి నిజామాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ హైదరాబాద్ బెంగళూరు లహరి ఏసి సీటర్ అండ్ స్లీపర్ సర్వీసుకు కొత్త బోర్డింగ్ పాయింట్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు టిజిఎస్ ఆర్‌టిసి నిజామాబాద్ రీజియన్ మేనేజర్ ఎస్‌విజి. కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రయాణికులకు మరింత నాణ్యమైన, సౌకర్యవంతమైన, సమయపాలనతో కూడిన సేవలను అందించడం టిజిఎస్ ఆర్‌టిసి లక్ష్యమని తెలిపారు. నిజామాబాద్ హైదరాబాద్ బెంగళూరు ప్రయాణికుల అభ్యర్థన మేరకు హైదరాబాద్ నగరంలో లహరి ఏసి సీటర్ అండ్ స్లీపర్ సర్వీసెస్ మేడ్చల్, కొంపల్లి, జేబిఎస్, ఎంజిబిఎస్ ఆరాంఘర్ ఎక్స్ రోడ్, శంషాబాద్ ప్రాంతాలను కొత్త బోర్డింగ్ పాయింట్లుగా, బెంగళూరు నుంచి నిజామాబాద్‌కు వచ్చే (డౌన్) సర్వీసుకు, పిణ్య, యశ్వంత్‌పూర్, ఆనంద్‌రావు నగర్, ప్యాలెస్ గుట్టహళ్ళి, సిబిఐ జంక్షన్, బెంగళూరు విమానాశ్రయం ఎక్స్ రోడ్డు కొత్త బోర్డింగ్ పాయింట్లుగా ఏర్పాటు చేసినట్టు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. కావున ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని లహరి ఏసి సీటర్ అండ్ స్లీపర్ సర్వీసులను ఆదరించాలని, ముందస్తు రిజర్వేషన్ కొరకు సంస్థ వెబ్‌సైట్ www.tgsrtcbus.in ద్వారా లేదా రిజర్వేషన్ కౌంటర్ నందు కూడా టిక్కెట్ బుక్ చేసుకునే సౌకర్యం కలదని తెలిపారు.

## అంటువ్యాధుల నివారణకు పటిష్ఠ కార్యాచరణ అవసరం

ప్రజాపక్షం/మెదక్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు దోమల లార్వా నిర్మూలన, ఫీవర్ సర్వేలు, హైరిస్క్ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, ప్రజల్లో డెంగ్యూ తదితర అంటువ్యాధులపై అవగాహన కల్పించి సకాలంలో చికిత్స అందించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ నగేష్, జడ్పీసీఈఓ ఎల్లయ్య, డిఎంహెచ్ఓ గణశ్వర్, డిసిహెచ్‌ఎస్ డా శివ దయాళ్, డీఈఓ రాజు, డిడబ్లుఓ, హేమ భార్గవి, డిపిఒ, యాదయ్య, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, డిప్యూటి డిఎంహెచ్ఓ డా సృజన, జయమాలిని, ప్రోగ్రాం అధికారులు జిల్లా మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు వెన్నెముకలా నిలుస్తా

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే



ప్రజాపక్షం/పిట్లం: బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎలాంటి సమయంలోనైనా వెన్నెముకలా నిలుస్తానని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. గురువారం పిట్లంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ కార్యక్రమంలో జరుగుతున్న ఇంటింటి ఓటరు గణన, విధి విధానాల గురించి చర్చిస్తూ బీఎల్ఓల సందేహాలను నివృత్తి చేశారు. ఓటరు గణన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన వారందరికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్ఓలు, పార్టీ కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని హన్మంత్‌షిండే సూచించారు.

## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలకేంద్రంలో గురువారం ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వారు తెలిపిన కథనం ప్రకారం రుద్రూర్ మండలంలోని అంబం గ్రామానికి చెందిన ఇందూర్ సన్నీ(17) గత సంవత్సరం క్రితంలో పిట్లంలోని ఓ హోటల్‌లో పనికి చేరాడు. మధ్యాహ్నం తాను ఉంటున్న గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే తమ మిత్రుని మరణాన్ని చూసిన తోటి వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పాఠశాలను తనిఖీ చేసిన మండల



ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను మండలప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాకేష్ గురువారంఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు, వారికి కల్పిస్తున్న వసతులపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందుతుందా లేదా అని వాకబు చేశారు.ప్రభుత్వంనిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం, పండ్లు, గుడ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. తరగతి గదులు, వసతిగృహాలు మరుగుదొడ్ల పరిశుభ్రతపై తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. స్టోర్‌రూమ్స్ తనిఖీ చేసి బియ్యం, పప్పులు,నూనెలు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను విద్యార్థుల విద్యాప్రమాణాలు ఉపాధ్యాయుల బోధన తీరు, హాస్టల్‌లో అందుతున్నసదుపాయాలపై విద్యార్థులతో మాట్లాడారు.తర్వాత హాస్టల్ యజమానిని పిలిపించి విద్యార్థినులు బాక్సులు పెట్టుకోవటానికి సెల్ఫులు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో నెలకొన్న ఏకైక సమస్య డ్రైనేజీ విషయంలో ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు, ఎపిఒ ఇందిరా, హెల్త్ డిపార్ట్‌మెంట్ రాజు, ప్రిన్సిపాల్ హైమావతి పాల్గొన్నారు.

## లింబాద్రిగుట్ట వద్ద బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ఒకరి అరెస్ట్

ప్రజాపక్షం/భీమ్‌గల్: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు గంధం భాస్కర్ లింబాద్రి గుట్ట వెనుక ప్రాంతానికి తరచూ వెళ్లి అక్కడికి వచ్చే యువతీ, యువకుల ఫోటోలు వీడియోలు వారి అనుమతి లేకుండా తీస్తూవాటిని చూయిస్తూ పోలీసులకు చెబుతానని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసేవాడని స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. జూన్ 29న ఫిర్యాదుదారుడు అతని స్నేహితులను బెదిరించి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేయగా భయంతో రూ.10 వేల నగదును నిందితునికి ఇచ్చామని మరిన్ని డబ్బులు కూడా ఇవ్వాలని నిందితుడు ఒత్తిడి చేయటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

# పంట పొలాల చుట్టూ విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు

### మందమర్రి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. నరేష్

**ప్రజాపక్షం / మందమర్రి :** పంటలను అడవి జంతువుల నుండి రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని మందమర్రి సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. నరేష్ హెచ్చరించారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతులు, ప్రజలను ఉద్దేశించి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది రైతులు అనాలోచితంగా, చట్టవ్యతిరేకంగా పంట పొలాల చుట్టూ కరెంట్ తీగలను ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి పనులు మానవ ప్రాణాలకు ఎంతో ప్రమాదకరమని, పొరపాటున ఆ తీగలను తాకి అమాయక ప్రజలు, పశువుల కాపరులు, కూలీలు విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అడవి జంతువుల నివారణ కోసం విద్యుత్ లైన్ల నుండి నేరుగా అక్రమంగా కరెంట్ కనెక్షన్లు పెట్టడం చట్టప్రకారం నేరమని ఎస్ఐ స్పష్టం చేశారు. అక్రమ కరెంట్ తీగల వల్ల ఎవరికైనా ప్రాణనష్టం సంభవిస్తే సదరు భూ యజమాని లేదా కనెక్షన్ పెట్టిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా పొలాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమ కనెక్షన్లు గుర్తిస్తే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. జంతువుల నుండి పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం అనుమతించిన సోలార్ ఫెన్సింగ్, నైలాన్ నెట్లు లేదా ఇతర సురక్షితమైన పద్ధతులను పాటించాలని సూచించారు. కేవలం పంట కోసం తోటి మానవుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని కోరారు. ఇలాంటి అక్రమ కనెక్షన్ల గురించి సమాచారం తెలిస్తే వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కి తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు.



# ఆర్ఎస్ బ్రదర్స్‌లో అందరూ ఎదురుచూస్తున్న ఆషాఢం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఆర్ఎస్ బ్రదర్స్‌లో అందరూ ఎదురుచూస్తున్న ఆషాఢం ఛాలెంజ్ కేజీ సేల్ రానే వచ్చిందని యాజమాన్యం పి.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. 70 శాతం తగ్గింపు అనేక ప్రత్యేకతలతో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో అదేవిధంగా మహారాష్ట్ర ప్రాంతాల్లో షాపింగ్‌ప్రియులు ఎదురుచూసే ఆషాఢం ఛాలెంజ్ కేజీసేల్‌కు ఆర్ఎస్ బ్రదర్స్ జూలై 3న శుభారంభం కానుందన్నారు. ముఖ్యంగా వస్త్రాలపై అత్యంత అధికంగా 70 శాతం తగ్గింపుతో 'అందానికి అందం... ఆదాకి ఆదా' ఆషాఢం ఛాలెంజ్ కేజీసేల్ ప్రత్యేకత. అత్యంత ప్రత్యేకమైన ఈ సందర్భంగా కొనుగోలుదారుల వార్డు రోబ్స్‌ను సరికొత్త వెరైటీలతో అందమైన డిజైన్లతో ఆహ్లాదకరమైన రంగులతో కూడిన వస్త్ర వైవిధ్యంతో అలరిస్తుందన్నారు. ఫ్యాషన్ ప్రియులు, కుటుంబాల వారు ఈ ఆషాఢం ఛాలెంజ్ కేజీ సేల్‌ను ఆనందంగా సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాం' అని ఆర్ఎస్ బ్రదర్స్ వారు షాపింగ్‌ప్రియులకు స్వాగతం పలికారు.

### ఆషాఢం ఛాలెంజ్ కేజీ సేల్

ఒక మహత్తర అవకాశం. రాబోయే వేడుకలు, శుభకార్యాలు, పర్వదినాల వంటి సందర్భాలకు అవసరమైన నాణ్యమైన వెరైటీలను లాభసాటిగా, పొదుపైన, సరిసాటి లేని ధరలతో స్వంతం చేసుకోవడానికి దీన్ని మించిన అవకాశం లేదని చెప్పవచ్చన్నారు. మల్టిపుల్ స్టోర్స్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని వెరైటీలు ఒకేచోట లభించేలా పరిపూర్ణమైన ఫ్యామిలీ షాపింగ్ మాల్ పేరును సార్థకం చేసుకుంటూ ఆర్ఎస్ బ్రదర్స్ ఏర్పాట్లు చేయటం విశేషం. షాపింగ్ కోసం విచ్చేసే ప్రతి ఒక్కరికి ఆర్ఎస్ బ్రదర్స్ ఆత్మీయ స్వాగతం పలుకుతోందన్నారు. వేల సంఖ్యలో అందమైన రంగులతో, వెరైటీలతో కూడిన ఫ్రెష్ స్టాక్‌ను మూడు విభాగాలలో కొనుగోలుదారుల కోసం నిర్వాహకులు అందుబాటులో ఉంచారన్నారు.

**ఉమెన్స్ వేర్ :** సరిసాటిలేని వెరైటీలతో కూడిన సాంప్రదాయ శైలిలోని పట్టుచీరలు, హైఎండ్ ఫ్యాన్సీ చీరలు, ప్రత్యేక సందర్భాల క ఓసం లేటెస్ట్ డిజైన్లతో కూడిన చీరలు ఈ విభాగంలో ఉన్నాయి.

**మెన్స్ వేర్ :** హుందాగా, టీవిని ప్రదర్శించే రీగల్ ఎత్నిక్ వేర్, షేర్వానీలు, షార్ప్ క్యాజువల్స్ లేటెస్ట్ ట్రెండ్స్‌తో కూడిన దుస్తులు ఈ విభాగంలో ఉన్నాయన్నారు.

**కిడ్స్‌వేర్ :** ఎడోరబుల్ ఎత్నిక అవుట్‌ఫిట్స్, చిరకాలం మన్నిక కలిగిన దుస్తులు, పిల్లలకు అందాన్ని తెచ్చే సరికొత్త ఫ్యాషన్స్ ఈ విభాగంలో ఉన్నాయి. మేము ప్రత్యేకంగా అందజేస్తున్న ఆషాఢం ఛాలెంజ్ కేజీ సేల్‌ను మా ప్రియమైన కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోగలరని నాణ్యమైన వెరైటీలను స్టాక్ అందుబాటులో ఉన్నప్పుడే, లాభసాటి ధరలకు స్వంతం చేసుకోగలరని ఆశిస్తూ ప్రతిఒక్కరికి ఆత్మీయ స్వాగతం పలుకుతున్నామని ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం తెలిపారు.

# మహేష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఆర్మూర్‌లో పోటీ చేయాలి

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మహేష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఆర్మూర్ లో పోటీ చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. జిల్లాలో స్నేహపూర్వక రాజకీయం చేయాలని ఉద్దేశ్యంతో అన్ని పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కొనసాగించాలని ఉద్దేశ్యంతో రాజకీయం చేయటం జరిగిందని, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఈరవత్రి అనిల్ వ్యక్తిగత దూషణలు తనకు ఆగ్రహం కల్పించాయన్నారు. దమ్ముంటే టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేద్దామని ఎవరు గెలుస్తారో చూసుకుని ఓడిన వారు శాశ్వత రాజకీయ సన్యాసం తీసుకోవాలని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. జిల్లాలో అభివృద్ధి శూన్యమని కేవలం రాజకీయ పదవుల కోసం మాత్రమే కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారని ఎమ్మెల్సీ పదవి కానీ టీపీసీసీ అధ్యక్ష పదవి ఎలా వచ్చిందో లాభయింగ్ ఎలా చేశావో ప్రజలందరికి తెలుసన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా గెలవని మహేష్‌కుమార్‌గౌడ్ తనపై మాట్లాడటం హాస్యాస్పదమని, సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి జిల్లాకు అన్యాయం చేస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్‌కు అతి త్వరలో ప్రజలు బుద్ధి చెబుతారని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు మాత్రమే నిధులు ఇస్తుందని ఎక్కడ కూడా మిగతా జిల్లాలకు నిధులు ఇచ్చిన పాపాన పోలేదని నెలకు ఒకసారి ఢిల్లీకి సూట్ కేసులు మోస్తూ రేవంత్‌రెడ్డి మహేష్‌కుమార్‌గౌడ్ పదవులు కాపాడుకుంటున్నారని ఇప్పటివరకు 210 లేఖలు రాసిన నిధులు మాత్రం మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దమ్ముంటే జిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చి రాజకీయ చతురత చూపాలని, ఈరవత్రి తనను నరుకుతానని వ్యక్తిగత దూషణలు చేసిన అనిల్‌కు చివరిసారి హెచ్చరిస్తున్న తనపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దమ్ముంటే ప్రత్యక్ష రాజకీయాల్లో కొట్లాడాలని ఆర్మీలో పోటీ చేయాలనుకుంటే పోటీలో నిలిచి పోరాడాలి మాత్రం ఇలా దిగజారు రాజకీయం చేయడం రాజకీయ విలువలను వ్యక్తుల స్థాయిని తగ్గిస్తుందని ప్రత్యక్ష చర్చకు ఎప్పుడైనా సిద్ధమన్నారు. దమ్ముంటే రావలని లేదా దమ్ముంటే రాజీనామా చేసి పోటీలో నిలుస్తానని సెమీఫైనల్ ఎన్నికగా రాబోయే బీజేపీ ప్రభుత్వానికి సూచిక అన్నారు.జిల్లా ఫ్లోర్ లీడర్ ప్రమోద్, నాగోళ్ల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# కెజిబివిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం
### వారంలోగా లోటుపాట్లు చక్కదిద్దాలని కలెక్టర్ ఆదేశం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్‌ను ఆమెక్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణ పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు పాములు, విష కీటకాలు బారినపడితే ఎవరు బాధ్యత వహిస్తారని నిర్వాహకులను నిలదీశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని వెంటనే శుభ్రం చేయించాలని వర్షపు నీరు నిలిచిన గుంతల్లో దోమలు చేరకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థినులకు అందించాలని నాసిరకం బియ్యం సరుకులు సరఫరా అయితే వెంటనే మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంట్‌కు తక్షణమే మరమ్మతులు చేయించి, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించకూడదని సూచించారు. బాలికలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వంటగది, డైనింగ్ హాల్‌లో ఈగలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, వారం రోజుల తరువాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, ఆలోగా అన్ని లోటుపాట్లను చక్కదిద్దుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీల్లో భాగంగా కలెక్టర్ పదో తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులను పలు ప్రశ్నలు అడుగుతూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు చాక్లెట్లు బహుమతులు అందచేశారు.



# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో గురువారం శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పాల్గొని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన హోమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఓటరు జాబితా పారదర్శకతకే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్

### ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ దత్తాత్రి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానిక పోలింగ్ బూత్‌ను సందర్శించిన ఆయన ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమీక్షించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలోని మొత్తం 31,223మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 31,200మందికి విజయవంతంగా ఎస్ఐఆర్ ఫారాలను అందచేశామని వెల్లడించారు. ఇకపై ఓటర్ల నుంచి పూర్తి చేసిన ఫారాలను సేకరించే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు ఈ సవరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఓటరు జాబితా నుంచి బోగస్ ఓటర్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏఆర్పీ క్యాంప్ గ్రామ సర్పంచ్ వినోద్, స్థానిక ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబం(వై) యువకుడి మృతి కేసులో ట్విస్ట్

### హత్య కాదు ఆత్మహత్యే
### తేల్చిన పోస్టుమార్టం రిపోర్ట్..?

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని అంబం(వై) గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఓనే మహిపాల్(28) అనే యువకుడి మృతి కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మొదట ఈ మృతి తీవ్ర కలకలం రేపడంతో పోలీసులు దీనిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మృతుడి తల్లి తన కొడుకు మరణానికి కోడలే కారణమంటూ ఆరోపణలు చేసింది. దీంతో కేసు దర్యాప్తులో భాగంగా గురువారం ఎడపల్లి పోలీసులు మృతుడి భార్య స్వరూపను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సుదీర్ఘంగా విచారించారు. అనంతరం ఆమెను నివాసానికి పంపించేశారు. ఈ విచారణ కేసు పురుగోతిపై ఎడపల్లి ఎస్సై రమ ను వివరణ కొరగా కేసు దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య స్వరూపను స్టేషన్‌కు పిలిపించి విచారించామని, అయితే పోస్టుమార్టం నివేదిక ప్రకారం మృతుడిది హత్య కాదని, అది ఆత్మహత్యేనని ప్రాథమికంగా తేలిందని ఆమె తెలిపారు. మహిపాల్ మృతిపై వస్తున్న పలు పుకార్లకు పోస్టుమార్టం నివేదికతో తెరపడినట్లయిందని, పోలీసులు ఈ కేసును అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/జైనూర్ :** పవర్‌గూడా గ్రామపంచాయతీకి చెందిన మేశ్రం కళాబాయి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పవర్‌గూడా గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ వెంటనే మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.3,000 ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొడసం రాజేందర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాణం పోతే గాని పట్టించుకోరా!

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతలకు ప్రాణాపాయం

**ప్రజాపక్షం / రెబ్బన :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతన్నలు ప్రాణాలను గుప్పట్లో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం నారాయణపూర్ నుండి పైకాజిగూడ వెళ్లే త్రీ ఫేస్ 11 కేవీ కరెంట్ లైన్ అస్తవ్యస్తంగా తయారైంది. ఈ లైన్ తీగలు మనుషులకు తాకే అంత కిందికి వేలాడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. తమ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఏ రైతుకైనా చిన్న హాని జరిగినా పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదేనని వారు హెచ్చరిస్తున్నారు.మండలానికి చెందిన రైతు మధుసూదన్‌కు ఆరు ఎకరాల మామిడి తోట ఉంది. అందులో రెండు బోర్ బావులు ఉన్నాయి. తోటలో ఉన్న కరెంట్ లైన్ కిందికి ఉండటమే కాకుండా వైర్లు లూజుగా ఉండటం వల్ల ఒక దానికొకటి తగిలి మంటలు చెలరేగాయి. దీంతో మామిడి తోట మొత్తం కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తనకు ఈ నష్టం జరిగిందని బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు. ఇంత పెద్ద ప్రమాదం జరిగి నష్టపోయినా ఇప్పటికీ ఆ వైర్లను సరిచేయకుండా అలాగే వదిలేశారని రైతు మండిపడుతున్నాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ లైన్‌ను వెంటనే సరిచేయాలని రైతు మధుసూదన్, స్థానిక రైతులు కోరుతున్నారు.

## ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఎస్సీ కాలనీలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కాలనీలో నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించే పనులను అత్యవసరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడి సంతోష్ పాల్గొన్నారు.




## వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్ల సేవలు అమూల్యం

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** సమాజ ఆరోగ్య రక్షణలో వైద్యుల పాత్ర, దేశ ఆర్థిక ప్రగతిలో చార్టర్డ్ అకౌంటెంట్ల పాత్ర ఎంతో విలువైందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కాగజ్ నగర్ కొత్తపేట ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజానికి నిరంతర సేవలు అందిస్తున్న పలువురు ప్రముఖ వైద్యులను, చార్టర్డ్ అకౌంటెంట్లను లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కొత్తపల్లి అనిత, ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ గౌడ్, కోశాధికారి రతన్ గైన్ ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తించి సన్మానించుకోవడం లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్



అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కృష్ణారావు, రమాకాంత్, సునీత, జ్యోతి, విద్యాసాగర్, సుదీప్, స్రవంతి, సాగర్, తిరుమలేష్, పోతురాజుల లక్ష్మణ్, అరుణ్ లోయ, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లకావత్ వెంకట్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్యులు కిరణ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

## అక్కపల్లిగూడా పాఠశాలను సందర్శించిన అమెరికా విద్యార్థినులు

**ప్రజాపక్షం / జన్నారం :** దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని వాలంటీర్ల సహకారంతో గత ఏడాది నుండి నిర్వహిస్తున్న ఆన్‌లైన్ విద్యా తరగతుల నేపథ్యంలో, విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు బోధిస్తున్న గాజుల లాస్య, తిరుమలశెట్టి హంసిని తమ కుటుంబ సభ్యులతో కలిసి జన్నారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అక్కపల్లిగూడాను సందర్శించారు. భారతదేశానికి వచ్చిన సందర్భంగా వారు ఈ పాఠశాలకు విచ్చేశారు. పాఠశాలకు చేరుకున్న వారికి సర్పంచ్ సుష్మ, భూమేష్, వార్డు సభ్యుడు ముద్రకుల రవి, హారిక ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమెరికా విద్యార్థినులు పాఠశాల విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేసిన వారు, పాఠశాలకు అవసరమైన




మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు బండారి మారుతీరాజ్, కరుణి నరసింహులు, అంకం మహేష్, గాజుల దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, తరాల సుదీప పాల్గొన్నారు.

## అధిక దిగుబడుల సాధనకే విత్తనాల పంపిణీ

**ప్రజాపక్షం/మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సండ్రోన్ పల్లి రైతు వేదికలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పరిధిలో గురువారం రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు అధిక దిగుబడుల సాధనకు ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. కపాస్ క్రాంతి – పత్తి ఉత్పాదకత మిషన్ కింద అధిక సాంద్రత సాగు, క్లోజర్ స్పేసింగ్, సమగ్ర పంట యాజమాన్య విధానం అమలుకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేశారు. అధిక సాంద్రతలో పత్తి సాగు చేపట్టడం ద్వారా ఎకరాకు మొక్కల సంఖ్య పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని, సాగు వ్యయం కూడా తగ్గుతుందని వివరించారు. అనంతరం జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ కింద వరి పంట క్లస్టర్ ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా 125 ఎకరాల సాగుకు 100 శాతం రాయితీపై కెఎన్ఎమ్1638 రకం వరి విత్తనాలను



రైతులకు అందజేశారు. ఈ విత్తనాలను వేదజల్లే పద్ధతిలో సాగు చేయడం వల్ల నాట్ల ఖర్చు, కూలీల కొరత సమస్య తప్పుతుందని వ్యవసాయ అధికారులు సూచించారు.మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. రాజశేఖర్, ఎస్. కనకరాజు, సారంగపల్లి సర్పంచ్ బచ్చలి రాములు, శంకర్‌పల్లి సర్పంచ్ పెరుమాండ్ల వెంకటేశ్, ఆదిల్‌పేట్ సర్పంచ్ నెండుగురి పున్నం, ఉపసర్పంచ్ రాజు, కృషి సఖిలు, రైతులు రాజయ్య, కమలమనోహర్ రావు, పాల్గొన్నారు.

## పిఆర్‌సి బకాయిలను వెంటనే ప్రకటించాలి

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టీ మండలంలోని రుద్రారం, కెజిబివి, కాగజనగర్ గురుకుల డిపిఐపి, ఆశ్రమ పాఠశాల, జడ్‌పి పాఠశాలల్లో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, వేతన సవరణ నివేదికను విడుదల చేయడంతో పాటు పెండింగ్ డిఎలను వెంటనే ప్రకటించాలని, పాఠశాల పని వేళలు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభించాలని, మహాత్మ జ్యోతిబా పులే, కెజిబివి పాఠశాలలకు కేర్ □ర్ నియమించాలని కోరారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడి లక్ష్మి నారాయణ, శ్రీకాంత్, నాయకులు శ్రీనివాస్ గౌడ్,




రామ్మోహన్, రవికుమార్, సుధాకర్ బాబు, నాగేష్, పురుషోత్తం, టి. శ్రీను, పి. వెంకటరమణ, దేవురావ్, జమునదాస్, జయరాం, జావీద్, కిషోర్, సందీప్, ప్రకాష్, కరుణాకర్, సంతోష్, షబానా, జ్యోతి, చిన్నఅంకు, రజిని, అరుణ రాణి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ అండ

**ప్రజాపక్షం/కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మాల్కెపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. బెల్లంపల్లి ఎమ్మెల్యే ఫోన్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆమె కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. అనంతరం నిత్యావసర సరుకులను అందజేసి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రవుతు సత్తయ్య, స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రత్నం ప్రదీప్, సీనియర్ నాయకులు రాజమౌళి, కసాడి శ్రీనివాస్, మైదం రమేష్, మహంకాళి పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కౌటాల :** మండలంలోని వీరవెల్లి గ్రామపంచాయతీ ఒకటో, రెండో వార్డులలో రోడ్డు గుంతల్లో మురికి నీరు నెల రోజులుగా నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శిని వారు కోరారు.

## పాఠశాల మంజూరుకు కృషి చేస్తా

**ప్రజాపక్షం/జైనూర్ :** మండలంలోని అడ్డెసారా–పున్నగూడ గ్రామానికి ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయాలని ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు గ్రామ ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. గ్రామ విద్యార్థుల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల మంజూరు కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనతో పాటు కొత్త పాఠశాలల మంజూరుకు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అడ్డెసారా సర్పంచ్ పంద్ర కౌసల్య శేకు, ఉపసర్పంచ్ దాసరే అకాష్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు

**ప్రజాపక్షం/నస్పూర్ :** జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రస్తుత రబీ సీజన్ సంబంధిత ధాన్యం సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని తన ఛాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రబీ, ఖరీఫ్ సీజన్ల సంబంధిత ధాన్యం సీఎంఆర్ డెలివరీ ప్రక్రియకు కార్యాచరణ రూపొందించాలన్నారు. మిషన్ కె 100 లో భాగంగా సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా ధాన్యం వేలానికి సంబంధించిన బకాయిలను వంద శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మా రావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## కాసిపేట్-2 ఇంక్లయిన్‌ను సందర్శించిన జిఎం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియా కాసిపేట్2 ఇంక్లయిన్‌ను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం మొదటి షిఫ్ట్‌లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భూగర్భ గనిలోకి వెళ్లి పని ప్రదేశాలను, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంతో పాటు బొగ్గు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గనుల్లో ప్రమాదాల నివారణకు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బంజారా దొడ్డి ప్రారంభం

**ప్రజాపక్షం/కౌటాల :** తాటిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన నూతన బంజారా దొడ్డిని సర్పంచ్ బడగే సంతోష్ ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ బంజారా దొడ్డిని నిర్మించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అదే విట్టల్, ఉపసర్పంచ్ దొంగ్రే కేశవరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రవీందర్‌కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఈదులకంటి రవీందర్ రెడ్డిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య, ఎస్‌కే రఫీ, మచ్చ రమేష్, ఉల్లేంగుల యాదగిరి, చెవ్వ కాశినాదం, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బీభత్సం... పాఠశాలకు వెళ్లే విద్యార్థికి గాయాలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో కోతుల బీభత్సం పాఠశాలకు వెళ్లే ఆరవ తరగతి విద్యార్థి పడిదల వర్షితను తీవ్రంగా కరిచి గాయపరిచాయి. గురువారం గణపురం మండల కేంద్రానికి చెందిన పడిదల విజయేందర్ సింధూర కుమార్తె వర్షిత ప్రయివేట్ పాఠశాలకు వెళుతున్న క్రమంలో పాఠశాల ముందు కోతులు ఒక్కసారిగా దాడి చేసి గాయపరిచాయి. వర్షిత కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని కోతులను తరిమారు. గాయపడ్డ చిన్నారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

## కొత్తగూడ విషాదం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ప్రజాపక్షంకొత్తగూడ/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి తన నివాసంలో ఉరివేసుకోని మృతి చెందింది. ఈఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలు పెండ్లి చందనగా గుర్తించారు. ఘటన సమయంలో ఆమే తల్లిదండ్రులు హైదరాబాద్ ఉండగా ఇంట్లోనే ఈఘటన జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఘటనాస్థలానికి చురుకున్న అధికారులు మృతదేహాన్ని స్వాధీనం చుసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. ఘటనాస్థలంలో ఒక లేఖ లభ్యమైనట్లు సమాచారం అందులో కుటంబ పరిస్థితులు చదువుకు సంబంధించిన ఒత్తిడి కారణంగా మనస్తాపానికి గురైనట్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.అయితే ఆ లేఖలోని వివరాలపై పోలీసులు మృతికి ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చుస్తేన్నారు విద్యార్థిని ఆకస్మిక మృతితో పోగుళ్లపల్లి గ్రామలో విషాత వాతావరణం నెలకొంది.

## నేల చైతన్యం..మట్టి వెంట ఉంటే ఏదైనా సాధ్యమే:



జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన వినోద్‌కు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు, ఉన్నత విద్యావంతుడు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్ ఇటీవల ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికై, న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వినోద్ లోక్ నాయక్ మాట్లాడుతూ నెక్కొండ నేల చైతన్యం, మడిపల్లి మట్టి వెంట ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. యువత ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో వచ్చిన బాధ్యతను ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా నిర్వహిస్తానని, యువతకు అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి మాజీ సర్పంచ్ బానోతు బాలాజీ, కస్న తండా మాజీ సర్పంచ్ బానోతు రవి, తాజా మాజీ ఎంపిటిసి బానోతు గోపి, పంచాయతీ కార్యదర్శి భూక్య సుమన్, నాయకులు భూక్య పున్నయ్య, భూక్య సారయ్య, భీమ నాయక్, కిషన్, పున్నయ్య, తదితరులు పాల్గొని వినోద్ లోక్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మడిపల్లికి గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు.

## వరంగల్‌కు నూతన పండ్ల మార్కెట్ నిర్మించాలి



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** రైతులకు ఉపయోగపడే వరంగల్ నగర శివారులో 20 నుండి 30 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పండ్ల మార్కెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ రైతు భవన్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మాణాలు చేశారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్ద నగరమైన వరంగల్ లోని లక్ష్మీ పురం పండ్ల మార్కెట్‌ను నాలుగేళ్ల క్రితం కూల్చి వేసినా ఇప్పటికీ పూర్తి స్తాయిలో నిర్మించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే రూ.9 కోట్లు ఖర్చు చేసినప్పటికి మార్కెట్ పూర్తి కాలేదని, ప్రస్తుతం ఉన్న నాలుగు ఎకరాల స్థలం రిటైల్ విక్రయాలకు మాత్రమే సరిపోతుందని పేర్కొన్నారు. పెద్దయెత్తున పండ్ల వ్యాపార సాగాలంటే నగరాన్ని ఆనుకొని 20 నుండి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం సేకరించి అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్ నిర్మించాలని, రైతులు పండ్లను నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజ్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొంగ వీరస్వామి ముఖ అతిధిగా హాజరయ్యారు. అనంతరం కార్యక్రమ నిర్వహణ కోసం సోమిడి శ్రీనివాస్‌ను కన్వీనర్‌గా ఎంపిక చేసి 11 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

## 'విబి గ్రామ్‌జి' లేబర్ కోడ్‌లు కాంగ్రెస్ విధానానికే విరుద్ధం

సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ గ్రామ్ జీ చట్టం, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడటం కాంగ్రెస్ పార్టీ జాతీయ విధానానికే విరుద్ధమని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి విమర్శించారు. గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో వీబీ గ్రామ్ జీ చట్టం ద్వారా కేంద్రం రాష్ట్రాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల రాష్ట్రాలపై భారీ భారం పడుతుందని పేర్కొన్నారు.తెలంగాణపై ఏటా సుమారు రూ.2 వేల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉందని, దీంతో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయింపులు చేయకుండా 125 రోజుల ఉపాధి కల్పిస్తామని ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలకు కనీసం 200 రోజుల ఉపాధి కల్పించడంతో పాటు రోజువారీ కూలీని రూ.800కు పెంచితేనే వలసలు తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు వీబీ గ్రామ్ జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇతర రాష్ట్రాలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఒక విధంగా, రాష్ట్రంలో మరో విధంగా వ్యవహరించడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని, విధానాల విషయంలో కాంగ్రెస్ స్పష్టత ప్రదర్శించాలని కుమారస్వామి అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల నాయకులు పరికి కార్నేల్, కడియాల క్రాంతికుమార్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దిండు బాబు, నాగెల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం, అగ్నిప్రమాదం కేసులో ఇద్దరు అరెస్ట్



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ప్రేమ వివాహంపై కక్షతో పెంబర్తి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన వారిపై కత్తులతో దాడికి యత్నించి, ఇల్లు తగలబెట్టిన కేసులో నిందితులను హసన్‌పర్తి పోలీసులు శరవేగంగా స్పందించి అరెస్ట్ చేశారు. హసన్‌పర్తి ఇన్ స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో, సబ్ ఇన్స్పెక్టర్ డి. దేవేందర్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచి నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ అయిన నిందితులలో గాదే ఇజిక్యపాల్ (19),గుగులోతు మనోజ్ నాయక్ (18) ఉన్నారు. గంజాయి, జులాయి వ్యసనాలు దొంగతనం చేసిన బైక్‌తోనే నేరానికి స్కెచ్:నిందితులను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. వీరు గంజాయి, జలసాలకు అలవాటు పడి, జులాయిగా తిరుగుతూ డబ్బుల కోసం దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. దొంగతనానికి గురైన బైక్ నిందితులు తమ జలసాల కోసం మరియు ఈ నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్‌ను అనంతసాగర్ గ్రామంలోని ఒక కిరాణా షాపు వద్ద దొంగిలించినట్లు అంగీకరించారు.స్వాధీనం చేసుకున్న వాటిలో దాడికి ఉపయోగించిన ఒక పొడవాటి తల్వార్ (కత్తి), కొబ్బరికాయలు కొట్టే కత్తి, ఒక పెద్ద కర్ర దుడ్డు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఒక రియల్‌మీ స్మార్ట్‌ఫోన్ ఉండగా కేసు వివరాలు ఇలా ఉన్నాయి.పెంబర్తి గ్రామానికి చెందిన సౌరమ్ విష్ణువర్ధన్, గుండ్ల సింగారం గ్రామానికి చెందిన గాదె స్వామి కుమార్తె కరిష్మా మొదటగా పేర్కొన్న నిందితుడి సోదరి జూన్ 24న ప్రేమ వివాహం చేసుకున్నారు. దీనిపై కక్ష పెంచుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు జూన్ 25 రాత్రి కత్తులతో బాధితుల ఇంటిపైకి వచ్చి చంపేస్తామని బెదిరించారు. ఆ తర్వాత జూన్ 26 తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో బాధితులు నిద్రిస్తున్న ఇంటి తలుపులు, కిటికీలపై డీజిల్ పోసి నిప్పు పెట్టారు. బాధితులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగా, సుమా రు రూ. 1,00,000 ఆస్తి నష్టం వాటిల్లింది .ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఇన్ స్పెక్టర్ ఏ. మహేందర్, ఎస్ఐ డి. దేవేందర్ బృందం నిందితులను సాంకేతిక ఆధారాలతో పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. పై వ్యక్తులను పట్టుకోవడంలో కృషిచేసిన ఎస్సై డి దేవేందర్, ఐడి పార్టీ కానిస్టేబుళ్లు వెంకట్, తిరుపతి లను హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ ఏ మహేందర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రైటర్లు అయినా సుమన్, మహేందర్ అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాకు ప్రజలు సహకరించాలి

తహసీల్దారు రాజేశ్వరరావు

**ప్రజాపక్షం/గణపురం:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాకు ప్రజలు సహకరించాలని గణపురం తహసీల్దారు రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బిఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమం జూన్25, 2026 నుండి ప్రారంభమైందని బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారన్నారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడానికి, చిరునామా మార్పులు, తప్పుల సవరణకు ఇదే సరైన సమయమని సూచించారు. ఓటర్లు ఫారంలో ఫోటో, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్, తల్లిదండ్రుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. 2002 సర్ జాబితాలో తల్లిదండ్రులు లేదా గ్రాండ్ పేరెంట్స్ పేరు ఉంటే ఆ వివరాలు కూడా తెలుపాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు http:voters.eci.gov.in వెబ్‌సైట్‌లో ఫారం డౌన్‌లోడ్ చేసుకొని నింపి అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. ప్రజలందరూ బిఎల్‌ఓలకు సహకరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్పించాలని, అనర్హులను తొలగించేందుకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఆర్ఐ, బిఎల్‌ఓలు, పాల్గొన్నారు.

## లారీపైకి ఎక్కిస్తుంగా ప్రొక్లైనర్ బోల్తా ఆపరేటర్ దుర్మరణం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొద్దుగోండ గ్రామ సమీపంలో గురువారం విషాదకర ప్రమాదం చోటుచసుకుంది.లారీపైకి ప్రోక్లైనర్‌ను ఎక్కించే సమయంలో ఆదపు తప్పి కిందపడటంతో ఆయంత్రాన్ని నడుపుతున్న ఆపరేటర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అబ్బాస్ (45) ప్రోక్లైనర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. నల్గొండ జిల్లా మోద్ద్కూరుకు చెందిన యజమాని ప్రోక్లైనర్‌తో గత మూడు నెలలుగా గూడూరు మండల పరిధిలో వ్యవసాయ బావులు పనులు నిర్వహిస్తున్నాడు పనులు పూర్తయిన అనంతరం ప్రోక్లైనర్‌ను లారీపైకి ఎక్కించే సమయంలో ఈప్రమాదం జరిగింది. ఎక్కించే సమయంలో యంత్రం ఒక్కసారిగా ఆదుపు తప్పి కిందపడగా ఆపరేటర్ అబ్బాస్ కూడా దాని కింద చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చురుకోని మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ కు తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కూల్చి కాపర్ వైర్ చోరీ..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని వంతడపల స్టేజీ సమీపంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు కిందపడేసి అందులో కాపర్ వైర్‌ను దొంగిలించారు.ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకన్న తన సిబ్బందితో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు.చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లో విచరణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.కాగా ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.